www.jananinadam.com RNI NO.TELTEL/12314

# జననినాదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం Follow :

Simultaneously published from Asifabad & Hyderabad. ఎడిటర్ జాధవ్ రోహిదాష్ | సంపుటి : 1 సంచిక:154 | సోమవారం 16-12- 2024 | పేజీలు: 5 వెల: రూ.3.00



విలెకర్లు కావలెను

జననినాదం

ప్రతి అక్షరం సామాన్యుడి అయుధవ తెలుగు దినపత్రిక

సమాజం,స్థానిక రాజకీయ అంశాలపట్లకనీసం అవగాహన కలిగి ఉండి చక్కని రాత,ఓర్పు,నేర్పుగల జర్నలిస్టులకు (జననినాదం) తెలుగుదినపత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఆసిఫాబాద్ జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తిగల వారు సంప్రదించగలరు.

సంప్రదించాల్సిన నెంబర్ 9550100197 9490111460

## స్ట్రాంగ్ రూమ్ వద్ద పూర్తిస్థాయి బందోబస్తు

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**జననినాదం,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి15:** గ్రూప్ 2 ప్రశ్న పత్రాలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద పూర్తి స్థాయిలు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గ్రూప్ 2 ప్రశ్నాపత్రాలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), పరీక్షల నోడల్ అధికారి దీపక్ తివారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15, 16 తేదీలలో జరగనున్న గ్రూప్ 2 పరీక్ష కొరకు స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచిన ప్రశ్నాపత్రాలు, ఓ. ఎం. ఆర్. సీట్లను కేటాయించిన పరీక్ష కేంద్రాలకు పటిష్టమైన బందోబస్తు మధ్య తరలించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. పరీక్షలు పూర్తి అయిన వెంటనే ఓ. ఎం. ఆర్. సీట్లను తిరిగి బందోబస్తు మధ్య స్ట్రాంగ్ రూమ్ కు తరలించి భద్రపరచాలని, స్ట్రాంగ్ రూమ్ వద్ద బందోబస్తు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య పర్యవేక్షకులు, పరిశీలకులు, శాఖ అధికారులు, రూట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 పరీక్ష కేంద్రాలలో పూర్తి స్థాయి ఏర్పాట్లు

- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

జననినాదం,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి15:జిల్లాలో ఈనెల15,16 తేదీలలో జరగనున్న గ్రూప్ 2 పరీక్ష నిర్వహణ కొరకు అభ్యర్థుల సౌకర్యార్థం పరీక్షా కేంద్రాలలో పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రూప్ 2 పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 18 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. పరీక్ష కేంద్రంలో అనుమతిలేని సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, షూలు అనుమతించడం జరగదని, అభ్యర్థులు పరీక్ష సమయానికి గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. ఉదయం పరీక్షకు 9:30 గంటలకు, మధ్యాహ్నం పరీక్షకు 2.30 గంటలకు గేట్లు మూసి వేయడం జరుగుతుందని, తదుపరి ఎవరిని అనుమతించడం జరగదని తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు



సమన్వయంతో పనిచేయాలని, కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య పర్యవేక్షకులు, శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### గ్రూప్ 2 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లాలో జరుగుచున్న గ్రూప్ 2 పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రూప్ 2 పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్షల తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 18 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. పరీక్ష గదులలో సరిపడా వెలుతురు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం ఆదర్శ పాఠశాలలు నిర్వహిస్తున్న పరీక్ష కేంద్రాన్ని సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని, కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని



తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివఅద్ధి అధికారి రమాదేవి, ఆసిఫాబాద్ డి ఎస్ పి కరుణాకర్, పరీక్షా కేంద్రం ముఖ్య పర్యవేక్షకులు, శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ పేలి ఇల్లు దగ్ధం

### త్రు టిలో తప్పిన ప్రమాదం



జననినాదం,కెరమెరి15: గ్యాస్ సిలిండర్ పేలి ఇళ్ళు దగ్ధమైన సంఘటన ఆదివారం మండలం లోని తుమ్మగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని కో లాం గూడా లో చోటుచేసుకుంది. గ్రామ స్తులు తెలిపిన వివరాల ప్రకారం ఆత్రం బారిక్ రావు అను వ్యక్తి వార సంత కావడం తో మండల కేంద్రానికి వెళ్ళాడు. అయన భార్య చేను పనులకు వెళ్లడం తో ఇంటి వద్ద పిల్లలు మాత్రమే ఉన్నారు.మధ్యాహ్న సమయం లో గ్యాస్ సిలెండర్ లికేజి ప్రమాదం చోటు చేసుకుందని తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో పిల్లలు బయట ఆడుకుంటుండడం ప్రాణప్రాయం నుంచి బయటపడ్డారు.ఈ సంఘటనలో బారి క్ రావు ఇళ్ళు పూర్తిగా దగ్ధం కాగా, వక్కనే ఉన్న ఇళ్ళు పాక్షికంగా కాలిపోయింది.మంటల్లో ఫ్రిజ్, ఎల్ ఈ డీతో పాటు నగదు, తో పాటు నగలు కాలిపోయినట్టు తెలిపారు.



## మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే గండ్ర

- యార రవికుమార్



జననినాదం మొగుళ్లపల్లి15: ఎన్నికల ముందు మొగుళ్లపల్లి మండలానికి అంబులెన్సు సదుపాయం కల్పిస్తానని హామీ ఇచ్చిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఇచ్చిన మాట ప్రకారం ఆంబులెన్స్ సదుపాయం కల్పించి మాట నిలబెట్టుకున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు యార రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు, ఇతర ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను ఆసుపత్రులకు చేర్చేందుకు 108 వాహనం చిట్యాల నుండి రావాల్సిన అవసరం ఉ ఒడడంతో సమయం కావడంతో మండల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మండల ప్రజల విజ్ఞప్తి మేరకు మండలానికి నూతన 108 అంబులెన్స్ సదుపాయం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాగా సోమవారం నుండి నూతన ఆంబులెన్స్ మండల ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.

## ఐ,టీ,డీ,ఏ ముట్టడికి అధిక సంఖ్యలో తరలి రావాలి



జననినాదం,కెరమెరి15: నేడు తల పెట్టిన ఐటీడీ ఏ ముట్టడికి కొల వార్లు అధిక సంఖ్యలో తరలి రావాలని కోలాం సంఘం మండల అధ్యక్షుడు సి డాం ధర్మ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు.మన్నె వార్లకు కొల వార్ గా ధ్రువీకరణపత్రాలు జారీ చేయొద్దనే డిమాండు తో ఐటిడిఏ ముట్టడికి పిలుపు ఇచ్చినట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని కొల వార్లు ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో సూరు ఉత్సవ కమిటీ చైర్మన్ మడావి రాజు,తుడుం దెబ్బ మండల అధ్యక్షులు సోము, రాజు, రఘునాథ్ జలపతి రావు తదితరులు పాల్గోన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**జననినాదం,మొగుళ్లపల్లి 15:**మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2007,08 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులందరు ఒకచోట కలుసుకొని ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.అనంతరం నాటి గురువులను మెమోంటో,శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్రావు, శ్రీలత,జయశ్రీ,రమేష్,ఇమ్మనుయల్,రాజు కుమార్, భద్రయ్యవిద్యార్థిని విద్యార్థులు చట్ల నరేష్, బత్తిని రాజు తిప్పారపు సురేందర్ కిరణ్ లలిత సుమలత మౌనిక తదితరులు పాల్గన్నారు.

## ఎండుతున్న హరిత హారం





**జననినాదం,సిర్పూర్(యు)15:** హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలు ఎండిపోతే ప్రజాప్రతినిధులు, అధికారులపై వేటు తప్పదని స్వయన ప్రభుత్వం హెచ్చరిస్తున్నా స్థానిక అధికారుల పట్టించుకోవడంలేదు. మొక్కలు నాటడం తర్వాతగాని అధికారుల నిర్లక్ష్యంతో మధ్యలోనే ఎండిపోతున్నాయి. సిర్పూర్(యు) మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యలయంలోని పాఠశాలలో ప్రభుత్వ ఆసుపత్రిలలో మొక్కలు నాటాలని ప్రభుత్వాలు చేప్పినప్పట్టికి,ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు ఏమాత్రం పట్టించుకొకుండా ఎక్కడబడితే అక్కడ పడేసిన మొక్కలు ఎండిపోతుంది, ఈజీఎస్ అధికారులు ప్రభుత్వ ఆసుపత్రులలో మొక్కలు నాటేందుకు తీసుకేల్లి అక్కడ నాటకుండా ఆసుపత్రి వేనుకాల ఎవరు చూడకుండా పడేశారు.అధికారుల నిర్లక్ష్యంతో మద్యలోనే ఎండిపోతున్నాయి. అధికారులల నిర్లక్ష్యంతో హరితహారం కార్యక్రమం నీరుగారిపోతుందని పలువురు వాపోతున్నారు.

## మధ్యాహ్న భోజనం కార్మికులకు ఉద్యోగ భద్రత కలించాలి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్



జననినాదం,ఆసిఫాబాద్జిలా15: రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని,కనీస వేతనం రూ.26000/ఇవ్వాలని(ఈఎస్ఐ,పిఎఫ్) సౌకర్యం కల్పించాలని (ఏఐటీయూసీ) జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్(టి)మధ్యాహ్న భోజన కార్మికులు (ఏఐటీయూసీ) సమావేశం సంఘం మండల అధ్యక్షురాలు కాంతమ్మ అధ్యక్షతన సిర్పూర్(టి)లో జరిగింది.సందర్భంగా (ఏఐటీయూసీ) జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఒక పక్క బిల్లులు సకాలంలో అందక కార్మికులు అప్పులు చేసి పథకాన్ని నిర్వహిస్తూ అనేక ఆర్థిక, మానసిక క్షోభకు గురౌతున్నారు.కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా పథకం సక్రమంగా నడవలేక పోవడానికి ప్రభుత్వమే కారణమని,రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల పేద విద్యార్థులకు, పౌష్టికాహారంతో పాటు మంచి భోజనాన్ని అందిస్తున్న కార్మికుల పట్ల ఈ ప్రభుత్వము మంచి ఆలోచనతో గతములో ఇచ్చిన హామీల మేరకు కార్మికులకు వేతనాలు పెంచాలని అదే విదంగా పౌష్టికాహారంతో పాటు నిత్యవసర వస్తువులు, గ్యాసును సరఫరా చేయాలాని,పెండింగులో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం నెలకు రూ.10వేలు చెల్లించాలని,కార్మికులకు సామాజిక ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని మరియు డ్రెస్ కోడ్ తో పాటు కార్మికులకు ప్రొసీడింగ్ ఆర్డర్స్ ప్రభుత్వమే ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలి.. ఈనెల 22వ తేదీన హైదరాబాద్లో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.(తమడిమాండ్లు),1) ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి,2) ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి,3) వంట షెడ్లు, వంట పాత్రలు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలి.4) కార్మికులకు పి.యఫ్, ఇ.యస్.ఐ. సామాజిక ప్రమాద భీమ పథకం కల్పించాలి.5) నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా ఒక విద్యార్థికి 25 రూ,ల స్లాబ్ రెట్ ఇవ్వాలి.6) నిత్యవసర వస్తువులు, గ్యాస్ మరియు కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలి.7) మధ్యాహ్న భోజనపథకం కార్మికులకు డ్రెస్ కోడ్ ఇవ్వాలి,8) 9, 10వ తరగతి విద్యార్థులను లెక్కలోనికి తీసుకొని, కార్మికులకు వేతనాలు ఇవ్వాలి.9) కార్మికులకు ప్రతి నెల 5వ తేదీన బిల్లులు, వేతనాలు చెల్లించాలి.తమడిమాండ్లను నేరవేర్చకపోతే ధర్నా నిర్వహించడం జరుగుంతుందన్నారు. ఈకార్యక్రమంలో మద్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)సిర్పూర్ టి మండల అధ్యక్షురాలు కాంతమ్మ, ఉపాధ్యక్షురాలు ఎస్.విజయ, లక్ష్మి,ప్రధాన కార్యదర్శి కే,బుజ్జమ్మ,సహాయ కార్యదర్శి,సతమ్మ, కోశాధికారి ఆశక్క,కార్మికులు సురేఖ, శ్రీదేవి,యశోద,రమాదేవి, తో పాటు తదితరులు పాల్గోన్నారు.